ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి: 12 సంచిక 303 * సికిందరాబాద్ 9—8—1972 బుధవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

పైరుల రక్షణ, బావుల త్రవ్వకం, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు సహాయం

రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలలో కేంద్రమంత్రి షిండే హామీ

19 జిల్లాలలో పంటలు దెబ్బతిన్నట్టు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 8

ఆంధ్రప్రదేశ్‌లోని 21 జిల్లాలలోను 19 జిల్లాలలో అనావృష్టి పరిస్థితులవల్ల 60 శాతం ప్రాంతాలలో మాత్రమే వరి నాట్లు పడ్డాయి. అయితే మొత్తం మీద రాష్ట్రంలో పంటలు సంతృప్తికరంగానే ఉన్నాయి.

ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడకపోవడంవల్ల రాష్ట్రంలోని 19 జిల్లాలలో ఏర్పడిన పరిస్థితిని గూర్చి కేంద్ర ఆహార ఆరోగ్య సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఇతర ఉన్నతాధికారులతో నేడు హైదరాబాద్‌లో చర్చలు జరిపారు

ఈ చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ షిండే, రాష్ట్రంలో కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాలలో మినహా మిగిలిన అన్ని ప్రాంతాలలోను తీవ్రఅనావృష్టి పరిస్థితులు ఉన్నాయని ఈ పరిస్థితిని తట్టుకోవడానికై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికి బాగానం చేసినదని చెప్పారు

బావులు త్రవ్వకానికి లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమాలను అవసరమైన మేరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందచేస్తుంది సహాయం ఎంత మేరకు ఏయేరూపంలో ఉండాలో యిలా నిర్ణయించలేదని. పాలనా యంత్రాంగపు ఖర్చులు లేకుండా సహాయం సత్వరం అందచేయబడగలదని శ్రీ షిండే చెప్పారు.

ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడక పోయినప్పటికీ, ఆహార రంగంలో ఆందోళన చెందనవసరంలేదని, ప్రభుత్వ గిడ్డంగులలో 95 లక్షల టన్నుల వరకు ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయని దేశంలోని అవసరాలకు ఇవిచాలని ఆయన అన్నారు.

దేశం మొత్తంమీద పరిస్థితినిగూర్చి కూలంకషంగా చర్చించి, దాని నిమిత్తం కార్యక్రమాలు రూపొందించి ఎదుర్కోవడానికి చర్యలను పరిశీలించామని దిగుమతులు చేసుకోవలసిన అవసరం లేకుండానే పరిస్థితిని ఎదుర్కోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన చెప్పారు.

అనావృష్టి పరిస్థితినిసమీక్షించి ఆహార పరిస్థితినిగూర్చితెలుసుకోవడానికేతాను మళ్ళీ మరికొద్దిరోజులలో రాష్ట్రానికి వస్తానని, విమానంలో నుండే వ్యవసాయ కార్యక్రమాలన్ని ఔపోసన పట్టినట్టు గమనించానని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో పరిస్థితినిగూర్చి ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. జొన్న, వేరుశెనగ పంటలు బాగా దెబ్బతినాయి. వరి 60శాతం మాత్రమే నాటుపడ్డాయి

సహాయక చర్యలనుగూర్చికూడా తాము చర్చించామని షిండే చెప్పారు ఈ సంవత్సరం దేశం అంతటా పరిస్థితి జటిలవిధంగా ఉన్నది ఉత్తర రాష్ట్రాలలో గత వారం వర్షాలు పడటంతో పరిస్థితి కొంతవరకు మెరుగైనది కాని, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమీ బాగుండలేదని మంత్రి అన్నారు. సాధ్యమైనంత వరకు ఖరీఫ్ పంటలను రక్షించుకోవాలని ప్రభుత్వం ఆతృత పడుతున్నదన్నారు

ఖరీఫ్ పంట కాలంలో 65 శాతం ప్రాంతంలోను రబ్బీ కాలంలో 35 శాతం ప్రాంతంలోను పంటలు వేస్తున్నారు. రబ్బీపంట ఒడుదుడుకులు ఏమీ ఉండవు కాబట్టి,

(మిగతా 2వ పేజీలో)

నాగాలాండ్ ముఖ్యమంత్రిపై హత్యాయత్నం

కోహిమా, ఆగస్టు 8 (యు.ఎన్.ఐ)

ఇక్కడకు ఏడు కిలో మీటరుదూరంలో ఉన్న లంలపత గ్రామంవద్ద నాగాలాండ్ ముఖ్యమంత్రి హాకిషేమా బృందంపై నేటి మధ్యాహ్నం కొందరు అజ్ఞాత నాగ విద్రోహులు కాల్పులు జరపగా ముఖ్యమంత్రి వెంటనున్న ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు

షేమా కుడా రెండు గాయాలు తగిలాయి. అయితే షేమా మాత్రం గాయాలు తగలకుండా తప్పించుకున్నారని అధికార ప్రతినిధి చెప్పారు.

ముఖ్యమంత్రి వెంటఉన్న మిత్రుడు, కాబినెట్ మంత్రి, అంగరక్షకుడు అక్కడికక్కడే మరణించారు.

ముఖ్యమంత్రి పుస్తక గాయపడ్డారు ఆయన ఆసుపత్రిలో చేర్చారు. కారులో ఉన్న మరో వ్యక్తికూడా గాయపడారు

ముఖ్యమంత్రిపై హత్యా యత్నాన్ని ఖండిస్తూ, దానికి బాధ్యులైనవారిని పట్టుకోవడానికి ప్రభుత్వం యావద్బలాన్ని నియోగించగలదని గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ కోహిమా రేడియో కేంద్రం నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నగరానికి అమెరికన్ కృష్ణ భక్త బృందం రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 8

కృష్ణభక్తితత్వం, హరినామ సంకీర్తనం రథయాత్ర, ఆధ్యాత్మికతత్వం...

ఈ మాటలు మనం తరచుగా వినేవే అయినా, అమెరికన్లు, తదితర శ్వేతజాతీయులనోట ఈ మాటలు వినవచ్చినప్పుడు సహజంగానే ఆసక్తి ఇనుమడిస్తుంది భారతీయులలో గత తరాల అనుభవాల స్మృతులు మెదులుతాయి

కాషాయాంబరి ధారులైన విదేశీ కృష్ణ భక్తులతో నేడిక్కడ ట్రావెల్స్‌క్లబ్‌లో కాలక్షేపం చేసిన జర్నలిస్టులకు పైవిధమైన భావన కలిగింది.

నవయౌవనులైన ఈ యువకుల పదనాలలో కృష్ణ భక్తితత్వం వల్ల పరివర్తన సుస్పష్టంగా వ్యక్తమౌతున్నది ఈ యువజనులు శ్రీ ప్రభుపాదజీ వేదాంతస్వామి శిష్యులు ఆ స్వామి వారు 1966లో న్యూయార్క్‌లో కృష్ణభక్తితత్వ అంతర్జాతీయ సమాజం స్థాపించారు.

ఈ ఐదుగురు కృష్ణ భక్తులు నగరంలో మూడు వారాలపాటు గడుపుతారు, వారిలో

శ్రీ సుబల్‌దాస్ స్వామి న్యూయార్క్‌కు,
శ్రీ లలిత కృష్ణదాసి బ్రహ్మచారి జైనాకు,
శ్రీ యాదవాచార్య క్లీవిలాండ్(ఓహియా)కు
శ్రీ మీనకేతనదాసి అధికారి కెనడాకు,
శ్రీ తమల్ కృష్ణగోస్వామి న్యూయార్క్ నగరానికి చెందిన వారు

ట్రెసెల్ క్లబ్‌లోని ఒక చిన్న గదిలో ఈ ఐదుగురు భక్తులు వరుసదీరి కూర్చొగా, విలేకరులు వారిని పరివేష్టించారు. ఒక విధంగా అదంతా ఒక శిక్షణ శిబిరమా అన్న భావన కలిగించేటట్టుగా ఉన్నది.

నేడు ప్రపంచ పరిణామ పయోధిలో కృష్ణ భక్తితత్వ మౌలిక సూత్రాలను శ్రీ సుబల్‌దాస్ స్వామి తొలుత వివరించారు

భగవద్భక్తి భావనతో ప్రపంచాన్ని సమీక్షించడం ఈతత్వపు ప్రధానాశయమని శ్రీ సుబల్‌దాస్ అన్నారు "అమెరికాలో మూడువేలమంది, ప్రపంచం తదితర ప్రాంతాలలో మరో ఐదువేలమంది" తమ సమాజంలోసభ్యులనీ, హరేకృష్ణ ఉద్యమం త్వరితగతిన వ్యాపిస్తున్నదనీ ఆయన వివరించారు

జీవితంపట్ల దృక్పథాన్ని ఈ కృష్ణభక్తి

(మిగతా 2వ పేజీలో)

యుద్ధకాలంలో చిక్కుపడినపాక్ పౌరుల విడుదలకు నిర్ణయం

ఢిల్లీలో అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (పి టి ఐ)

గత డిసెంబర్ నెలలో యుద్ధం వచ్చినప్పుడు భారత పాకిస్తాన్ దేశాలలో చిక్కుబడి పోయిన పాకిస్తాన్, భారత జాతీయులను త్వరలోనే తమ తమ దేశాలకు తిరిగి వెళ్ళిపోనిస్తారు.

పాకిస్తాన్‌లో ఉన్న భారత జాతీయుల సంఖ్య 6770గా పాకిస్తాన్ నిన్న ప్రకటించినది అయితే భారతదేశంలోని పాకిస్తానీల సంఖ్య ఇంకా తెలియలేదు.

ఈ ఉభయదేశాల జాతీయులను తమ తమ దేశాలకు వెళ్ళనివ్వడానికి సంబంధించిన వివరాలను చర్చించడానికై భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి పతిపాదనలు చేసినది వారిని స్వదేశాలకు వెళ్ళనివ్వాలని భారత ప్రభుత్వం ఎన్నో నెలల క్రిందటనే పాకిస్తాన్‌కు విజ్ఞప్తి చేసినది.

పాకిస్తాన్‌లో చిక్కుపడిపోయిన భారత జాతీయులందరినీ విడుదల చేయాలనే పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయంపట్ల అధికారవర్గాలు హర్షం ప్రకటించారు.

భారతదేశంలో చిక్కుపడిపోయిన పాకిస్తానీ జాతీయులందరినీ స్వదేశంవెళ్లడానికి భారత ప్రభుత్వం అనుమతివంగలదని యీ వర్గాలవారు అన్నారు

ఉభయ ప్రభుత్వాలు గైకొన్న ఈ నిర్ణయం యుద్ధ సమయంలో ఖైదీలుగా పట్టుపడిన సివిలియన్లకు వర్తించడానికి ఈవర్గాల వారు చెప్పారు

భారత దేశంలో 16490 మంది పాకిస్తానీ సివిలియన్ ఖైదీలు ఉన్నారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ లెక్కల ప్రకారం ఎనిమిది మంది భారత సివిలియన్ యుద్ధ ఖైదీలు పాక్ నిర్బంధంలో ఉన్నారు.

ఈజిప్టు రష్యానాయకుల శిఖరాగ్ర సమావేశం జరిగే సూచన

కైరో, ఆగస్టు 8 (ఎ.పి.)

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్ ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్‌సాదత్‌కు ఒక ముఖ్యమైన సందేశం పంపారని, ఇది ఉభయ దేశాల నాయకుల మధ్య శిఖరాగ్ర సమావేశానికి దారితీస్తుందని ఈజిప్టు ప్రతికల అల్‌అహ్రామ్ ప్రకటించింది.

సుమారు 20 వేలమంది సోవియట్ సలహాదారులను వెనుక్కు పంపడానికి పూర్వం ఇటువంటి శిఖరాగ్ర సమావేశం కోసం సాదత్ అభ్యర్థించారు.

అరబ్—సోవియట్ మైత్రిపట్ల బ్రెజ్నేవ్ తన సందేశంలో అత్యంత గౌరవభావాన్ని వ్యక్తంచేసారనీ, దీనిని పటిష్టవంతం చేయాలని ఆయన అన్నారని అల్‌అహ్రామ్ ప్రకటించింది

బంగ్లాదేశ్‌కు పెరూ గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్.ఐ)

పెలూ బంగ్లాదేశ్‌ను గుర్తించినట్లు పెరూ విదేశాంగ శాఖనుండి ఇక్కడి పెరూరాయబార కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలిసింది

ఆసియా దేశాల వారిపట్ల ఉగాండా నిర్ణయంపై మధ్యవర్తిత్వం

భారత విదేశాంగ శాఖ ప్రతినిధి సూచన

జార్జిటౌన్, ఆగస్టు 8 (రాయిటర్)

బ్రిటిష్ పాస్‌పోర్టులు ఉండి ఉగాండాలో నివాసం ఏర్పరచుకున్న ఆసియా దేశస్థులను తమ దేశం నుండి వెళ్లగొట్టాలన్న ఉగాండా నిర్ణయంపై బ్రిటన్ కోరినపక్షములో భారతదేశం మధ్యవర్తిత్వం నెరపగలదని ఇక్కడ అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరవుతున్న భారత ప్రతినిధులలో ఒకరు అన్నారు.

ఇది బ్రిటన్: ఉగాండాలకు సంబంధించిన విషయమైనప్పటికీ మానవతా దృక్పథము దృష్ట్యా భారతదేశం మధ్య నెరపగలదని ఆయన అన్నారు.

ఉగాండా నిర్ణయం అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో దర్భకు వస్తుందని, ఇది సమస్యలను సృష్టిస్తుందని తాను భావించడంలేదని ఉగాండా విదేశాంగ మంత్రి బాన్మోకిబేడి అన్నారు. ఇది బ్రిటన్, ఉగాండాకు సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు.

గత ఏడాది 9158 మంది దొంగ రవాణాదార్ల అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (పి.టి.ఐ)

1971వ సంవత్సరంలో కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజు అధికారులు 9158 మంది దొంగరవాణాదారులను అరెస్టు చేసినట్టు ఆర్థికమంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు రాజ్యసభలో శ్రీ జి. పి. త్యాగి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సుమారు 13కోట్ల 66లక్షల విలువగల బంగారం, గడియారాలు, సింథటిక్‌వస్త్రాలు నూలు, వెండి ఇతర వస్తువులు వీరినుండి స్వాధీనం చేసుకున్నారు.

పట్టణ ఆస్తులపై కేంద్ర శాసనానికి 12 రాష్ట్రాల సుముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్.ఐ)

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం శాసనం చేయాలని పన్నెండు రాష్ట్రాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్టు పనులు గృహవసతి పట్టణాభివృద్ధి శాఖలమంత్రి ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధానమిచ్చారు

ఈ పన్నెండు రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్ త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేంద్ర పాలితప్రాంతమైన గోవా, దామన్, దయ.

పై రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, హర్యానా హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాజ్యాంగం 252 ప్రకరణాన్ని అనుసరించి యీ అంశంపై శాసనాన్ని చేయడానికి పార్లమెంటుకు అధికార మిస్తూ తీర్మానాలు చేశాయి.

గుజరాత్ ప్రభుత్వం విధానసభ వచ్చే సమావేశంలో ఇట్టి తీర్మానాన్ని చేయనున్నదని గత జులై 19వ తేదీన అస్సాం ప్రభుత్వం విధానసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి నెలకు కమిటికి పంపినదని ఉత్తరప్రదేశ్ మే 9వ తేదీని బిల్లును ప్రవేశపెట్టినదని, పంజాబ్ మే 12న బిల్లును ప్రవేశపెట్టినదని, మైసూర్ రాష్ట్రప్రభుత్వం లోనే శాసనాన్ని చేయదలుస్తున్నట్లు తెలిసినదని ఉమాశంకర్‌దీక్షిత్ వివరించారు.

భూ సంస్కరణల అమలులో కేంద్ర సహాయం ఆవశ్యకత

ప్రధానికి ఎ. కె. గోపాలన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్.ఐ)

దేశ ప్రజల కోర్కెలను తీర్చడానికై భూసంస్కరణల చట్టం నిబంధనలను వేంటనే అమలు పరచవలసిందని కేరళ ప్రభుత్వానికి సలహా ఇవ్వవలసిందిగా ప్రధాని ఇందిరాగాంధీని మార్క్సిస్టుపార్టి నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ కోరారు.

ప్రధాని ఇందిరాగాంధీకి ఆయనవ్రాసిన లేఖ నేడు విడుదల అయినది

మిగులుభూములను స్వాధీన పరుచుకోవడానికై చిన్న భూస్వాములకు నష్టపరిహారం చెల్లించేందుకై రాష్ట్రానికి తగినంతగా నిధులను అందజేయాలని ఆయన ఆ లేఖలో కోరారు.

కేరళలో ప్రధాన వాణిజ్యపంటు అయిన కొబ్బరిధరలు పడిపోతున్నాయని, రాష్ట్రానికి ఈ విషయంలో సహాయం చేయాలని ఆయన కోరారు కొబ్బరి ధరలు పడిపోతున్నా, సంహళంనుండి ఇతోధికంగా కొబ్బరిని కేంద్రం దిగుమతి చేస్తున్నదని ఆయన విమర్శించారు.

నగరంలో 10 వేల విలువగల విదేశీ సిగరెట్ల స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 8 (పి టి ఐ)

ఇంగ్లాండులో తయారైన సుమారు 10 వేల రూపాయిల విలువగల సిగరెట్లను నిన్న నాంపల్లిలో ఒక కారులో కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

కారును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దానిపై దర్యాప్తు సాగుతోంది

ఇన్‌స్పెక్టరు శ్రీయుతులు ఎస్.ఎస్.ఆర్. రెడ్డి, శ్రీనివాసరావుల సహాయంతో సూపరింటెండెంట్ శ్రీ ఎస్. రామన్ ఈ సరుకును స్వాధీనం చేసుకున్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంపై ప్రభుత్వంమీద విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 8 (యు.ఎన్.ఐ.)

ఇటీవల విపరీతంగా పెరిగి పోయిన నిత్యావసర వస్తువుల ధరలను అదుపు జేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు విమర్శించారు.

ఈఅంశంపై చర్చను ప్రారంభించుతూ కొన్ని రాష్ట్రాలలో ధరలు పెరగడం కద్దు అవే అధికారుల వాదన సరియైనది కాదని లోక్‌నాథ్ మిశ్రా అన్నారు. ప్రభుత్వం అనుసరించే తోపుడుయిష్ట ఆర్థిక విధానాల వల్ల ధరలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు

ప్రజాశకితర వ్యయాన్ని అధికంగా పెంచడం లోప భూయిష్టమైన ప్రణాళిక విధానం, లోటుబడ్జెట్ విధానం, రాష్ట్రాలకు ఉదారంగా ఓవర్‌డ్రాఫ్ సౌకర్యాలను తగిలించడం, పారిశ్రామిక అభివృద్ధిని తగినంతగా సాధించకపోవడం. ప్రభుత్వరంగ పరిశ్రమలు అధిక నష్టంతో నడుస్తుండటం వైఫల్యంలో పేరుకొనిపోయిన అసమర్థత ప్రస్తుత పరిస్థితికి కారణమని లోక్‌నాథ్ మిశ్రా అన్నారు.

రేపు లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్ ఐ.)

నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగడం, ప్రభుత్వం వానిని అదుపులో పెట్టలేకపోవడం గురించి యీనెల 10వ తేదీన లోక్‌సభ చర్చ జరుపుతుంది.

ప్రసన్నభాయి మెహతా (ప్రతిపక్ష కాంగ్రెస్) మరికొందరు ప్రవేశపెట్టిన ప్రతిపాదనపై యీచర్చ జరుగనున్నది పంచదార ధర విపరీతంగా పెరుగడంపై ప్రభుత్వము ఒక ప్రకటన చేయాలని సభలో పలువురు సభ్యులు కోరారు ఆగస్టు 10వ తేదీన ప్రభుత్వం యీసందర్భంగా ప్రకటన చేస్తుందని స్పీకర్ ధిల్లాన్ తెలిపారు.

ఆహారధాన్యాల ధరలు 15 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్.ఐ.)

ప్రకృతి సంబంధమైన కారణాలవల్ల గత సంవత్సరంకన్నా 1971-72లో ఆహారధాన్యాల ఉత్పత్తి కొంత తక్కువగా ఉన్నదని నేడు లోక్‌సభలో బి. రుంగుబాలా వేసిన ప్రశ్నకు వ్యవసాయ శాఖ సహాయమంత్రి అన్నా సాహెబ్ షిండే సమాధానమిచ్చారు

జూలై 15వ తేదీనాటి ఆహారధాన్యాల టోకుధరల సూచి గతసంవత్సరంకన్నా ఆహారధరలు 15 శాతం పెరిగాయని తెలుపుతున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఏకపక్షంగా అనుసరించే విధానాలపై హిరేన్ ముఖర్జీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు ఎన్.ఐ)

అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశం మంచిగా ప్రవర్తించడం అనేది ఏకపక్ష చర్యగా ఉండరాదని నేడు లోక్‌సభలో హిరేన్ ముఖర్జీ (కమ్యూ) కోరారు.

మన విధానాలు నిస్సందేహంగా సరైనవే అయినా వానివల్ల కొన్నిసందర్భాలలో అవమానాలను పొందవలసి వస్తున్నదని ఆయన అన్నారు సెలెక్టు కమిటి అందచేసిన దొత్యసంబంధాల బిల్లు (వియన్నా ఒప్పందం)పై జరిగిన చర్చలో హిరేన్ ముఖర్జీ పాల్గొంటూ పైవిధంగా అభిప్రాయ పడినారు. దొత్య సంబంధాలపై 1961లో వియన్నాలో జరిగిన ఒప్పందాన్ని అమలులోకి తేవడానికై ప్రభుత్వం యీ బిల్లును ప్రతిపాదించినది,

మహారాష్ట్ర అసెంబ్లీలో భూముల పరిమితి బిల్లు ప్రతిపాదన

బొంబాయి, ఆగస్టు 8 (యు ఎన్.ఐ.)

వ్యవసాయ భూముల గరిష్ఠ పరిమితుల చట్టంలో ప్రస్తుత పరిమితిని సవరించటానికై నిన్న మహారాష్ట్ర విధాన సభలో రెవిన్యూమంత్రి శ్రీ వి. జి. వార్తీక్ నిన్న బిల్లును ప్రవేశపెట్టారు.

ఈసవరణ చట్టం గత 1970 సెప్టెంబరు 26వ తేదీ నుండి అమలులోనికి వస్తుంది

ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టటానికి గల కారణాల వివరణలో మాగాణి భూములకు మూడు రకాలుగానూ, మెట్ట భూములకు రెండు రకాలుగానూ విభజించారు.

పూర్తి నీటివనరులుగల పల్లపు భూముల పరిమితి 18 ఎకరాలుగానూ, రెండుపంటలు పండే భూముల పరిమితి 27 ఎకరాలుగానూ, ఒకే పంట పండే భూముల పరిమితి 36 ఎకరాలుగానూ. మెట్ట భూముల పరిమితిని 54 ఎకరాలు గానూ తీర్మిల్లులో వివరించారు.

కుటుంబ యజమాని, అతని భార్య (లేక భార్యలు) మైనర్ కుమారులు, మైనరులై పెళ్ళి కాకుండా ఉన్న కుమార్తెలు మొత్తం 5 గురు ఒక కుటుంబంగా బిల్లులో నిర్వచించారు. ఐదుగురికి మించినవ్యక్తులు గల కుటుంబంలో అదనపు వ్యక్తికి పరిమితిలో 5వ వంతు మినహాయిస్తే అదనంగా ఆ కుటుంబానికి లభించాలనీ, ఎట్టి పరిస్థితిలోనూ తాఅదనపు భూములు నిర్ణీత పరిమితికి రెండింతలకు మించి ఉండరాదనీ ఈ బిల్లులో వివరించారు.

సమితి సంఘం ద్వారా 5 కోట్లడాలర్ల సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్.ఐ)

సమితి అభివృద్ధి కార్యక్రమ వ్యవస్థ 1972-76 సంవత్సరాలకై 5కోట్ల డాలర్ల సహాయాన్ని ఇసుందని ఆర్థికమంత్రి వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో తెలిపారు.

సీతారాం కేసరి మరో ఇద్దరు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈసహాయాన్ని భారత అభివృద్ధి కార్యక్రమాలకు సాంకేతిక పరంగా వినియోగించుకొంటారని ఆర్థిక మంత్రి అన్నారు

విదేశీనిపుణులపైన వ్యయం, విదేశాలలో శాకీయులకు శిక్షణ ఇవ్వడం మొదలగు పనులకు ఈసహాయాన్ని వినియోగించుకొంటారు వివిధరంగాలలో ఉత్పత్తిను పెంచడానికి ఈసహాయాన్ని ఉపయోగించుకొంటారు.

సమితి అభివృద్ధి కార్యక్రమ వ్యవస్థ ఈసహాయాన్ని నిర్దిష్టపదకాలానికై ఇవ్వడం లేదనికూడా ఆర్థికమంత్రి తెలిపారు

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ సమితి అభివృద్ధి సంస్థ ఏడుసంవత్సరాలలోగా 8 కోట డాలర్లసహాయాన్ని మనదేశానికి ఇవ్వటానికి సంకల్పించినదని చవాన్ అన్నారు.

ఆ సహాయాన్ని వ్యవసాయంపై 25 శాతం సాంకేతిక అభివృద్ధికై 22శాతం, నిటిపారుదల సౌకర్యాలపై 15శాతం, పరిశ్రమలపై 18శాతం రవాణా సౌకర్యాల అభివృద్ధికై 11శాతం వినియోగించుకొంటారు.

దేశంలో తీవ్రంగా విద్యుచ్ఛక్తి కొరత

లోక్‌సభలో పలువురు సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (పి టి ఐ)

1973-74 సంవత్సరం నాటికి దేశం 20-30లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కొరత పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందని కేంద్ర విద్యుచ్ఛక్తి, శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు

తమిళనాడులోని కల్పాక్కం కరువులోని ఇడ్డికికంటి పెద్దపెద్ద ప్రాజెక్టులు పూర్తయితే యీ కొరత కొంతవరకు తగ్గవచ్చునని లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి కొరత పరిస్థితిపట్ల సభ్యులు ఆందోళన వ్యక్తపరిచారు. పరిస్థితినిమెరుగుపరచడానికి తక్షణంచర్యలుగైకొనాలని సభ్యులు కోరారు

స్పీకర్ శ్రీ ధిల్లాన్ ఇది చాలా తీవ్రమైన విషయమని 2రు నిమిషాలు సేపు యీ ప్రశ్నకే సమయం కేటాయించారు.

నాలుగవ ప్రణాళికా కాలాంతంనాటికి దేశంలో 230 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పాదకశక్తి నెలకొల్పాలని ప్రతిపాదించగా 170 లక్షల కిలోవాట్ల ఉత్పాదకశక్తిని మాత్రమేసాధించగలిగామని మంత్రి చెప్పారు

కొన్ని తరహాల ఖైదీల శిక్షలో రెమిషన్

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 8 (పి టి ఐ)

రాష్ట్రప్రభుత్వ అధికార పరిధిలోని పటాలరీత్యా నేరాలకై శిక్ష విధింపబడిన కొన్నితరహాల ఖైదీలకు జైలు శిక్షలో రెమిషన్ ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

స్వాతంత్ర్య దిన రజతోత్సవాల సందర్భంగా ఈ నిర్ణయం గైకొన్నారు.

రాష్ట్రంలో లెవీ చక్కెరధర మార్చే యోచనలేదని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్.ఐ)

1971-72 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో తయారైన లెవీ చక్కెరధరను సవరించే యోచనలేదని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ షేర్ సింగ్ లోక్‌సభలో శ్రీ ఎం. ఎస్ సంజీవరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

దీని ధరను అత్యవసర వస్తువుల చట్టం ప్రకారం నిర్ణయించినందున దీనిని సవరించే పనిలేదని ఆయన అన్నారు. అయితే ఈ ధరను సవరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించినదని ఆయన చెప్పారు.

సూర్యగోళంలో ప్రేలుడు

హంబర్గ్, ఆగస్టు 8

లెక్కకు మించినన్ని హైడ్రోజన్ బాంబుల ప్రేలుడువల్ల ఉత్పత్తిఅయ్యే శక్తికి సరితూగే ఊహించలేనంత ప్రేలుడు సూర్యుని కదిలించినదనీ అక్కడి నుండి బలమైన శక్తి తరంగాలు భూమండలం వైపు పయనిస్తూ మానవజాతికి ప్రమాదాన్ని తచ్చిపెట్టనున్నట్టు పశ్చిమ జర్మనీ ఖగోళశాస్త్ర పరిశోధకుడు హెన్‌ఎల్‌కమిన్‌స్కీ బోచుమ్ పరిశోధనాలయంలో వెల్లడించారు.

సూర్యునిలో జరిగిన ఈ టిటానిక్ ప్రేలుడువల్ల 60 వేల కిలో మీటర్ల లోతు గుంటవీర్పడినదనీ, ఇదిభూవిస్తీర్ణానికి మూడురెట్లుఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రేలుడువల్ల అనంతమైనశక్తి కిరణాలు భూమివైపు వస్తున్నాయని వీటివల్ల యిక్కడవున్నవారిని విద్యలకు ప్రమాదం ఉన్నదనీ, కేన్సర్ వ్యాధి వ్యాపి చెందవచ్చునని ఈ శాస్త్రవేత్త తెలిపారు.

పంచాంగం

బుధవారం ఆగస్టు, 9

స్వస్తిశ్రీ చాంద్రమాన పరీధావినామ సంవత్సర ఆషాఢ అమావాస్య ఉదయం గం 10-56 నిం॥ వరకు. తదుపరి శ్రావణ శుక్ల పాడ్యమి ఆశ్లేష, రాత్రి గం. 11-04 నిం॥ వరకు, తర్వాత మఘ వర్జ్యం ఉదయం గం. 11-58 నిం॥ నుండి మధ్యాహ్నం గం. 1-38 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ గృహవసతి యందు మార్పులకూ బందుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత, నాట్య, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ గృహవసతియందు మార్పులకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్థాతులు షేర్ల ధర తగ్గును. నూనెలు మానెగింజలు, ప్రతి జనవారా, యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

బుధవారం, 9 ఆగస్టు 1972

నిరక్షరాస్యుల సంఖ్య పెరుగుదల

—"చదువురాని వాడవనీ దిగులు చెందకూ-" అని ఒక తెలుగు సినిమా పాట ఉంది:- ఆ పాటకు విరివిగా ప్రచారమూ, ఆదరణా, లభించడంలో ఆశ్చర్యం లేదు:- అక్షరాస్యతలో జాతీయ స్థాయికంటె బాగా వెనుకబడిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి:- తమ దురదృష్టానికి తెలుగువాళ్ళు సహజంగా దిగులు పడతారు;— అందరూ కాదు, చదువుల అవసరం గుర్తించిన చైతన్యవంతులు "అయ్యో!" అనుకుంటారు;— జాతి వికాసానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు వెనక్కి చేరబడి కునుకు తీస్తూంటే జిజ్ఞాసువులకు దిగులుగా ఉండదా?- తెలుగు జాతిని ఊరడించి, కాస్త ఉపశమనం కలిగించడానికి తెలుగుసినిమా నిర్మాతలు ఓ పాట వ్రాయించి హాయిగా వినిపించి ఓదార్చారు.

చదువురానివారిసంఖ్య దేశంలో నానాటికీ పెరుగుతున్నదట:- మొత్తం దేశ జనాభా సుమారు 58 కోట్ల మంది;- అందులో 38 కోట్ల, 60 లక్షల మందికి చదవడంగాని, వ్రాయడంగాని, రాదని ఇటీవలి జనాభా లెక్కలద్వారా వెల్లడైనది:- ఆంధ్రప్రదేశ్ తోసహా 10 రాష్ట్రాలు మరిమరీ వెనుకపడ్డాయి.

మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో "నిర్బంధ ప్రాథమిక విద్య"ను చేర్చారు:— బాలబాలికలందరూ తప్పనిసరిగా ప్రాథమికమైన విద్య నేర్చుకోవాలి:- కనీసం "వీధిబడి" చదువైనా అందరికీ అందుబాటులో ఉండేటట్లు ఏర్పాట్లు చెయ్యడం రాష్ట్ర ప్రభుత్వాల విధ్యుక్త కర్తవ్యం:- సదుపాయాలు కలిగించాలి;- వేల సంఖ్యలో ప్రాథమిక పాఠశాలలు తెరవాలి:- పిల్లల్ని రప్పించాలి;- టీచర్లను నియమించాలి.

ఇవన్నీ సదాశయాలు;- మధుర స్వప్నాలు:- క్రియ దగ్గరకు వచ్చేసరికి బోలెడన్నియిబ్బందులు;—దేశస్వాతంత్ర్యానికి రజతోత్సవాలు చేసుకునే వయస్సు వచ్చిందిగాని పిల్లలందరికీ చదువులు మాత్రం లేవు:- సర్కారువారు గణాంక వివరాలు గుమ్మరిస్తూంటారు:- నిర్జీవమైన అంకెలు వర్ణిస్తున్న సుందర చిత్రానికీ,యథార్థ దృశ్యాలకూ ఎక్కడా పోలికలేదు:- ప్రాథమిక విద్య అందించడం కోసం వందల, వేల కోట్ల రూపాయిలు ఖర్చవుతున్నాయంటారు;- పాఠశాలల, ఉపాధ్యాయుల, సంఖ్య బ్రహ్మాండంగా పెంచారట;- ప్రస్తుతం దేశంలో ప్రాథమిక విద్యా పాఠశాలలు నాలుగు లక్షలున్నాయట;- 1951లో ప్రాథమిక విద్యార్థుల సంఖ్య ఒక కోటి 90 లక్షలు;- ఇప్పుడది 6 కోట్ల 86 లక్షలు;- హాజరు పట్టీల ప్రకారం తేలిన అంకెలవి.

అందులో మళ్ళీ చిన్న హంసపాదు:- ఓనమాల క్లాసులోచేరిన ప్రతి వంద మంది పిల్లలలోనూ 66 మంది మాత్రమే ఐదో క్లాసు దాకా వస్తారట:- తక్కినవాళ్లు జారుకుంటారు:- ఐదో క్లాసు చేరుకున్నవాళ్ళలో 80 శాతం అక్కడితో చదువు నిలిపేస్తారు:- ఆ తరవాత క్రమక్రమంగా అక్షరాలు సైతం మర్చిపోతారు.

నికరంగా ఎందరికి చదువు అబ్బినట్లు?

పాలకవర్గంనిచ్చెనలో పైమెట్లవారికి సదాశయాలు ఉండవచ్చుగాని వాళ్ళు అనుసరిస్తున్న విధానాలూ, ఆధారపడుతున్న ప్రభుత్వ యంత్రాంగమూ, ధ్యేయసాధనకు అడ్డంకులుగా పరిణమించాయి;— పాలసీలు లోప భూయిష్ఠమైనవి: నిజానికి ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులలో అత్యధికులకు చదువు అంతగారాదు:- మొహమాటంకొద్దీ వాళ్ళను "విద్యావంతులు" అనాలేమోగాని, నిజానికి విద్యకూ వారికీ ముఖపరిచయం తక్కువ:- పోనీ తాము నేర్చినంతలో పిల్లలకు చదువు చెప్పాలనే ఉత్సాహం ఉందాఅంటే, అదీ శూన్యం;- వాళ్ళ కారణాలు వాళ్ళకున్నాయి;-కనీస జీవనావసరాలకు సైతం చాలని జీతం:- అదైనా సమయానికి దొరకదు;- బడిపంతుళ్ళంటే సంఘానికి చిన్నచూపు:— అధికారకు చులకన:— స్థానిక పెత్తందార్లు టీచర్లను రకరకాలుగా బాధపెడుతూంటారు:- చదువుచెప్పడంమినహా, తక్కిన పనులేవేవో చాలా పురమాయిస్తూంటారు;- గ్రామీణ, స్థానిక, రాజకీయాలు ఉక్కిరిబిక్కిరి చేస్తూంటాయి:- పిల్లలు బడికిరారు;- పాఠశాల భవనాలు గొడ్డపాకల కంటె హీనస్థితిలో ఉంటాయి:- పట్టించుకునే నాథుడు లేడు.

ఉత్సాహం ఎలా వస్తుంది?— ఉపాధ్యాయవృత్తి ఎంతో గౌరవప్రదమైనదనీ, భావి పౌరులను తీర్చిదిద్దుతుందనీ, నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు యిస్తూంటారు;— అంతటితో సమస్యలన్నీ మంచువలె విడిపోయినట్లు భావిస్తారేమో తెలియదు.

గడచిన ఇరవై సంవత్సరాలలోనూ నిరక్షరాస్యుల సంఖ్య క్రమంగా తగ్గడమటుంచి, 8 కోట్ల 80 లక్షలు పెరిగిందట;— స్కూళ్ళు, విద్యార్థులూ ఉపాధ్యాయుల పెరుగుదలతోపాటు నిరక్షరాస్యత పెరగడమేమిటి?— స్థూల దృష్టికి యిదేదో గారడీ అనిపిస్తుంది.

ఇందులో గమ్మత్తు ఏదీలేదు:- దేశ జనాభాక్షణక్షణ ప్రవర్ధమానంగా పెరుగుతున్నది:- నిరోధించడానికి ఎవరికీ శక్యం కానంతగా పెరుగుతున్నది;- అదే నిష్పత్తిలో నిర్బంధ ప్రాథమిక విద్య సదుపాయాలను పెంచడం ఎంత ఆదర్శ ప్రభుత్వానికైనా సాధ్యంకాదు;- ఒక్క మన ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రయిమరీ విద్యా సౌకర్యం అందరికీ కలగచెయ్యాలంటే, వెయ్యికోట్ల రూపాయిల పెట్టుబడి అవసరమని విషయజ్ఞులు అంచనా వేశారు:- రాష్ట్ర ప్రభుత్వానికి అంత స్తోమత యీ శతాబ్దాంతానికైనా రాదు.

ప్రాథమిక విద్యావ్యాప్తికీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో బాలా లోపాలున్నాయి:- లక్ష్యమైన పనులనుకూడా ఫలవంతంగా వినియోగించడంలేదు:- మొత్తం వ్యవస్థలో గుణాత్మకమైనమార్పులు తీసుకువచ్చేవరకూ దుస్థితి యిలాగే కొనసాగుతుంది:- సరిగ్గా చదువురాని ఉపాధ్యాయులు ఆసక్తిలేని పిల్లలకు చదువునేర్పుతున్నట్లు నటిస్తున్నారు:- తలిదండ్రులూ, సంరక్షకులూ విధిలేక భరిస్తున్నారు:- అధికారులు అవినీతిలో సుఖిస్తున్నారు:- వ్యవస్థను బాగుచేసే నాథుడెవరు?

పోనీ, సంతృప్తికరమైన వ్యవస్థ ఏర్పర్చే అవకాశాలున్నాయకుకున్నా, తక్కిన మౌలిక సమస్యలను పరిష్కరించడమెలాగ?— గ్రామీణ ప్రాంతాలలో పేదరికానికీ, నిరక్షరాస్యతకూ విడివడని సంబంధం ఉంది:— చదువులేని వయోజన శ్రామికులు పొట్టగడవక అనుదినం బాధపడుతూంటే అక్షరాలు నేర్చుకునే అవకాశమెక్కడిది?— అదికాక, వాళ్లుచేసే పనికీ, విద్య తోడ్పడుతుందని ఆశ ఏదైనాఉందే, కొంచెం ఉత్సాహం చూపిస్తాడు:— అతడి బతుకు తెరువుకు ప్రయోజనకారిగాని ప్రాథమిక విద్య అతడికెందుకు? తన పిల్లల చదువు వేరే విషయం:- వాళ్లు చదువుకొని బాగుపడాలని కోరుకుంటాడు:- కాని, ఆర్థిక దుస్థితి భూతంవలె పీడిస్తుంది:- ఎనిమిదేళ్ల పిల్లలుకూడా పొట్టకూటికోసం కష్టపడాలి:- వాళ్లను పోషించే శక్తి తలిదండ్రులకుండదు:- వాళ్ళ కటికదారిద్ర్యాన్ని తొలగించేవారెవరు?

ఒకవంకనుండి జనాభా పెరుగుదల నిరాఘాటంగా సాగుతున్నది:- కుటుంబ నియంత్రణ శాఖవారి కృషి యావత్తూ మధ్యతరగతి కుటుంబాలమీద కేంద్రీకరించబడింది:- బుర్రకథలూ, నాటకాలూ రాయించడం, వేయించడం, పత్రికలలో కథానికల పోటీలు నడిపించడం, రేడియో నాటకాలు ప్రచారంచేయించడం— అవీవాళ్ళ కార్యకలాపాలు:- ఆకాశవాణి వివిధభారతి ప్రసారాలలో రాత్రి పదిగంటలవేళ నిరోధ్ వాడకం మంచిదని చెపుతారు:- గ్రామాలలో పూరిగుడిసెలలో రేడియోలున్నాయని వాళ్ళసమ్మతం:- జనాభా పెరుగుదలను అరికట్టనిదే నిరక్షరాస్యత నిర్మూలన సాధ్యం కాదు.

కేరళ కాలేజీల సమస్యను ప్రధాని పరిశీలనకు నివేదించే సూచనలు

కొట్టాయం ఆగస్టు 8 (యు ఎన్ ఐ)

కాలేజీల సమస్యపై ఉత్పన్నమైన వివాదం ఢిల్లీలో ప్రధానితో చర్చల ద్వారా పరిష్కారం కాగలదని కేరళ ప్రైవేటు కాలేజీ నిర్వహకుల సంఘం అధ్యక్షుడు కె గోపాలకృష్ణ పిళ్లై నేడు ఆశాభావం ప్రకటించారు.

అధ్యాపకుల నియామకం విద్యార్థుల అడ్మిషన వ్యవహారాలకు సంబంధించి ఏర్పాటుచేసే సెలక్షన్ కమిటీలో ప్రైవేటు కాలేజీ నిర్వాహకులకు మెజారిటీ స్థానాలు యివ్వాలన్నదే వరిష్కారం కావలసిన ప్రధానసమస్య అనీ, యీ అంశాన్ని కూడా ఢిల్లీలో పరిష్కరించు కోవచ్చునని శ్రీ గోపాలకృష్ణ పిళ్లై యు ఎన్ ఐ విలేకరితో చెప్పారు

యువజన కాంగ్రెస్ ఆగ్రహానికి గురికాకుండా తప్పించుకోవడానికై యీ సమస్యను ప్రధానమంత్రి పరిశీలనకు నివేదించడానికి రాష్ట్ర ప్రభుత్వం. కాంగ్రెస్ నాయకులు యత్నిస్తుంద్ధ వచ్చునని ఆయన అన్నారు

"మా వైఖరిని కేరళ నాయకులు అవగాహన చేసుకొనలేదు కాని ఢిల్లీలోని నాయకులు అవగాహన చేసుకోగలరనే ఆశిస్తున్నాము" అన్నారు శ్రీ గోపాల కృష్ణపిళ్లై

నాయర్ సేవాసంఘం అధ్యక్షుడు శ్రీ కె వేలాయుధన్ నాయర్ ప్రైవేట్ కాలేజీ నిర్వాహకుల సంఘం కార్యదర్శి రెవరెండ్ లాటిన్ కేథలిక్ వర్గం ప్రతినిధి శ్రీ ఇ పి. ఆంటోని రేపుసాయంత్రం ఢిల్లీకివెళతారు.

విద్యార్థుల మధ్య ఘర్షణ

కాంగ్రెస్‌కు అనుకూలమైన కేరళ విద్యార్థి సంఘానికి, కేరళ కాంగ్రెస్‌కు అనుకూలమైన కేరళ విద్యార్థి కాంగ్రెస్‌కు మధ్య పెరున్నై పట్టణంలో నేడు కొట్టాట సంభవించినది.

ప్రైవేటు కాలేజీ నిర్వాహకుల పైఖరికి మద్దతుగా కేరళ విద్యార్థి కాంగ్రెస్ నిన్నటి నుండి ఆందోళన జరుపుతున్నది.

పెరున్నై పట్టణం కొట్టాయం నుండి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్నది అక్కడ నాయర్ సేవా సంఘం తాలూకు ఉన్నత పాఠశాల విద్యార్థి అయిన కేరళ విద్యార్థి సంఘ సభ్యునిపై కేరళ విద్యార్థి కాంగ్రెస్ సభ్యులు దౌర్జన్యం జరిపినట్టు వెలుతున్నారు ఆ సంఘటన వలితంగా పట్టణంలో ఉద్రిక్త నిర్వర్తినది పాఠశాలను రెండు రోజులపాటు మూసివేసి, అక్కడ విస్తృతంగా పోలీసుబందోబస్తునుఏర్పాటుచేశారు

కేరళ వ్యవహారాలలో ప్రధాని జోక్యం

ప్రైవేటు కాలేజీలవారికి గవర్నర్ ద్వారా పంపిన లేఖపై నంబూద్రిపాద్ వ్యాఖ్య

త్రివేంద్రం. ఆగస్టు 8 (పి.టి.ఐ)

ప్రైవేటు కాలేజీల యాజమాన్యవర్గానికి చర్చలకై రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రధాని ఇందిరాగాంధీ సందేశంపంపడం రాజ్యాంగ సూత్రాల ఉల్లంఘన అని మార్క్సిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ విమర్శించారు

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిహోదాలో ఆనందేశం పంపిఉంటే దానిని ముఖ్యమంత్రి ద్వారాను, లేక కాంగ్రెస్‌పార్టీ నాయకత్వహోదాలో అయితే కె.పి.సి.సి. అధ్యక్షుడు లేక లజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కొయటుని ద్వారా పంపి ఉండవలసిందనీ ఆయన అన్నారు

గవర్నర్ ద్వారా ఆ సందేశం పంపడమంటే రాష్ట్రప్రభుత్వ అధికార పరిధిలోని వ్యవహారాలలో ప్రధాని జోక్యం చేసుకోవడమేనని ఆయన అన్నారు

ప్రైవేటు కాలేజీ నిర్వాహకుల బెదరింపులను ఎదుర్కొనవలసి రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన పైఖరిపట్ల అధికార ఐక్య సంఘటనలోని కొన్నివర్గాలు, కేంద్ర ప్రభుత్వం అనంతపురి చెందాయన్న విషయం "లోకవిదితం" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఈ వ్యవహారంలో ప్రధాని నేరుగా జోక్యం చేసుకోవడమంటే రాష్ట్ర వ్యవహారాలలో జోక్యమేనని ఆయన అన్నారు.

హిందీలో చదివేవారికి స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ. ఆగస్టు 8

హిందీ మాట్లాడని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు మెట్రిక్యులేషన్ పై తరగతులు హిందీలో అధ్యయనంచేయడం ఇచ్చే స్కాలర్‌షిప్పులను 1972-73 లో కూడా కొనసాగించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. హిందీ మాట్లాడని రాష్ట్రాలకు చెందిఉండి, హిందీ మాతృభాష కాని విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్పులు పొందెందుకు అర్హులు.

ఈ పథకం క్రింద మొత్తం 1850 స్కాలర్‌షిప్పులు ఇస్తారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులకు 886 స్కాలర్‌షిప్పులు కేటాయించబడ్డాయి.

ఈ స్కాలర్‌షిప్పులు పొందేందుకు దరఖాస్తు ఫారాలు ఆయా రాష్ట్రాల, లేక కేంద్రపాలిత ప్రాంతాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయాల నుంచి తెప్పించుకోవచ్చు. అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోగా విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయాలకు పంపవలసి ఉంటుంది.

గల్లంతైన నావికుల అన్వేషణకు పాకిస్తాన్ పూర్తి సహకారం

రాజ్యసభలో మంత్రి రాజ్‌బహాదుర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (పి టి ఐ)

అరేబియా సముద్రంలో మునిగిపోయిన "దామోదర మాండవి" అనే భారత బాటిక్యునౌక తాలూకు గల్లంతైన నావికుల అన్వేషణ కార్యక్రమానికి పాకిస్తాన్ అధికారులు అనుమతించలేదని నేడు రాజ్యసభలో శ్రీ ఓ పి త్యాగి (జనసంఘ్) చేసిన ఆరోపణను నారాయాన శాఖమంత్రి శ్రీ రాజ్‌బహాదుర్ త్రోసిపుచ్చారు.

పాకిస్తాన్ తీరజలాల నుండి చాలా దూరంలో నౌకా ప్రమాదం సంభవించినందున, అన్వేషణకై పాకిస్తాన్ అనుమతిని కోరదమన్న ప్రసక్తిలేదని మంత్రిచెప్పారు

ఆచూడ తెలియని నావికుల అన్వేషణ కార్యక్రమంలో సహకరించినందుకు పాకిస్తాన్ నౌకా వాణిజ్య శాఖకు నిజానికి ధన్యవాదాలు చెప్పాలని శ్రీ రాజ్‌బహాదుర్ అన్నారు పాకిస్తాన్ భారతదేశంతో ఇంత ఎక్కువగా సహకరించడం యిదే మొదటి పర్యాయమని ఆయన చెప్పారు

షిండే చర్చలు

(1వ పేజీ తరువాయి)

క్రమేణా యీ రెండు పంటలక్రింద భూములను సమానం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, ఆయన చెప్పారు. గోదుమపండించికరంగా మిగిలిలేదని అందువల్ల రబీకాలంలో పంటల విషయంలో ప్రభుత్వం బృహత్ ప్రణాళిక తయారు చేసినదని మంత్రి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉరిగిన నష్టాన్ని రబీ పంటకాలంలో పూడ్చుకోవచ్చునని, 45 రోజులు ముందుగానే పంటలు వేయవచ్చునని దీనివల్ల దగుబడి అధికం కాగలదని శ్రీ షిండే అన్నారు

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను, బావుల త్రవ్వకం కార్యక్రమాన్ని అత్యవసర ప్రాతిపదికపై చేపట్టాలని నిర్ణయించారు

మాగర్న జలాలవాడకాన్ని క్రమబద్ధం చేయాలనికూడా నిర్ణయించారు. ప్రాంతాలకు నీరు పట్టకుండా రక్షణకు గైకొనవలసిన చర్యలనుగూర్చికూడా చర్చించారు

ఆహార ధాన్యాల సరఫరా పంపిణీని గూర్చి చర్చించారు వినియోగదార్ ప్రయోజనాలను రక్షించాలని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 9వేల చౌకదుకాణాలు కాక మరి కొన్ని దుకాణాలు తెరవాలని నిర్ణయించారు.

నిత్యావసర వస్తువుల చట్టాన్ని తూచ తప్పకుండా అమలు చేయాలని దానిని ఉల్లంఘించిన వర్తకులపై కఠిన చర్యలు గైకొనాలని రాష్ట్ర అధికారులకు శ్రీషిండే సూచించారు

ఉప్పు దిగుమతి నిల్వలనుగూర్చి ప్రశ్నించగా ఏరాష్ట్ర ప్రభుత్వానికై విక్రయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చామని ఆయన చెప్పారు

పట్టణాభివృద్ధి రేషనింగ్ ప్రవేశ పెట్టవలసిన అవసరం ఇప్పుడేలేదని, పరిస్థితి అనుకూలించకపోతే రేషనింగ్ ప్రవేశ పెట్టవచ్చునని శ్రీ షిండే అన్నారు

త్యాగరాయ గానసభ ఆధ్వర్యాన వి. ఎస్. అనంతరావు వీణ కచేరి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 8

త్యాగరాయ గాన సభ ఆధ్వర్యాన ఇటీవల ఆంధ్ర మహిళాసభలో శ్రీ వి ఎస్. అనంతరావు వీణకచేరి జరిగింది శ్రీ వి ఎస్. లక్ష్మీనారాయణ్ మృదంగం వాయించారు

మూడు గంటలసేపు జరిగినఈకార్యక్రమంలో శ్రీ అనంతరావు తన నైపుణ్యంతో ప్రేక్షకులను ముగ్ధులను గావించారు. శ్రీ అనంతరావు ఆకాశవాణి కళాకారులలో ఒకరు.

శ్రీ అనంతరావు ఇంతకుముందు రాష్ట్రములో అనేకచోట్ల వీణ కచేరీలు జరిపారు.

ఆగస్టులోగా భారత సేవక్ సమాజ్ పై దర్యాప్తు నివేదిక

న్యూఢిల్లీ ఆగస్టు 8 (యు.ఎన్.ఐ)

భారత సేవక సమాజం వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి 1969 ఫిబ్రవరి 21న ఏర్పాటు చేసిన దర్యాప్తు కమిషన్‌ను ఈ నెలాఖరులోగా నివేదికను అందచేయమని ప్రభుత్వంకోరినదనివ్యవసాయశాఖసహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ నేడు లోక్‌సభలో తెలిపారు.

బ్రెయిన్లలో పైతరగతుల రద్దు ప్రతిపాదనపై ప్రభుత్వ పరిశీలన

లోక్‌సభలో రైల్వేశాఖ మంత్రి పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (పి టి ఐ)

బ్రెయిన్లలో పైతరగతులను రద్దు చేయాలనే యోచనను అమలు జరపాలని తలపెట్టారా అని రైల్వే శాఖ మంత్రి శ్రీ టి ఎ పాయ్‌ని నేడు లోక్‌సభలో ప్రశ్నించారు

శ్రీ పాయ్ ఇలా సమాధాన మిచ్చారు:- నానాటికి పెరుగుతున్న బ్రాంచికి అవసరాలను తీర్చడమనేది సమస్య ఇతోధిక నౌకర్యాల కల్పనకు బ్రెయిన్లలో పైతరగతులను రద్దుచేయడమే ప్రత్యామ్నాయమైతే, ఆ సూచన పరిశీలనలో ఉన్నది.

మంత్రి దేవానందరావు విశాఖజంతుపదర్శనశాల స్థలం సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఆగస్టు 8

విశాఖపట్టణంలో జంతుప్రదర్శనశాలను ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని రాష్ట్ర టూరిజం, గ్రంథాలయ శాఖల మంత్రి డాక్టర్ సి. హెచ్ దేవానందరావు ఇటీవల సందర్శించారు

విశాఖపట్టణము యాత్రిక కేంద్రంగా అభివృద్ధి పరచడానికై ప్రయత్నం కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

నేటి నుండి యువజన వారోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 8

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగే స్వాతంత్ర్య రజతోత్సవ కార్యక్రమాలు యువజనవారోత్సవాలతో ప్రారంభమౌతాయి.

యువజన కాంగ్రెస్ ఈ సంవత్సరం పొడుగునా ఈ కార్యక్రమాలు జరుపుతుంది

ఈ నెల 9వ తేదీన "యువజన వారోత్సవాలకు" రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేసారు గాంధీకదనవద్ద జరిగే ఊరేగింపు సభలో ముఖ్యమంత్రి శ్రీ పి వి పాల్గొంటారు సభ్యుడు శ్రీ అమృత నాహత భరత యువజన నాయకులు ప్రసంగిస్తారు పి. సి సి అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ అధ్యక్షత వహిస్తారు

పదవ తేదీన, జాతీయ సమైక్యతాదినం. వరకొండవ తేదీన 'మహిళా దినం' 12వ తేదీన 'సోషలిజమ్ దినం' జరుపుతారు. 13వ తేదీన విద్యార్థులకోసం తెలుగు,ఉర్దూ, హిందీ భాషలలో వక్తృత్వ పోటీలు నిర్వహిస్తారు

14వ తేదీన "సంఘటితదినం" జరుపుతారు ఈ సందర్భంగా విభిన్నమైనదానం నుండి దివిటీలతో ఊరేగింపు బయలుదేరుతుంది. స్వాతంత్ర్యదినంతో ఈ వారోత్సవాలు ముగుస్తాయి

విజేతలకు ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు బహుమతులు అందచేస్తారు

వివిధ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా విద్యార్థులకు, యువకులకుస్వర్ణోత్సవ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహీమ్ విజ్ఞప్తి చేసారు.

మైనారిటీలలో జననాల సంఖ్య తగ్గింపునకు కృషి అవశ్యకత

మెదక్‌జిల్లా కలెక్టర్ అభిప్రాయం

మెదక్, ఆగస్టు 8

మైనారిటీలు, ఆర్థికంగా సాంఘికంగా వెనుకబడిన వర్గాలలో జననాల సంఖ్య అధికంగా ఉన్నదని యీసంఖ్య తగ్గించడానికి వైద్యులు కృషి సల్పాలని మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా కుటుంబ నియంత్రణకమిటీ సమావేశంలో మాట్లాడుతూ వైజ్ఞప్తి చేసారు.

జిల్లాలోని ఏ పాంతంలోనైనా కలరా వ్యాపించినట్టయితే దాని నిరోధానికై అవసర చర్యలు గైకొనవలసిందిగా ఆయన వైద్య సిబ్బందిని ఆదేశించారు.

శ్రీలంక నేత్రవైద్యుల సమావేశానికై డాక్టర్ శివారెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 8 (యు ఎన్ ఐ)

ఈనెల 11వ తేదీనుండి కొలంబోలో జరిగే శ్రీలంక నేత్రవైద్యుల సంఘం 14వ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించవలసిందిగా సరోజినీదేవి కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. శివారెడ్డిని ఆహ్వానించారు

కంటిలో శుక్లాల ఆపరేషన్‌కు సంబంధించిన ఒక వ్యాసాన్ని కూడా డాక్టర్ శివారెడ్డి ఈ సమావేశంలో చదువుతారు.

కొలంబోలోను దాని చుట్టుపట్ల ఉన్న ఆస్పత్రులను, వైద్యకళాశాలలను ఆయన సందర్శిస్తారు

నాగులపల్లి గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం

సంగారెడ్డి ఆగస్టు 8

ఆందోలు తాలూకా నాగులపల్లి గ్రామములో విద్యుచ్ఛక్తి సరఫరాకు మెదక్‌జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వేణుగోపాల్ ఇటీవల పారంభోత్సవం చేశారు

విధానసభ సభ్యుడు శ్రీ సి రాజనరసింహ అధ్యక్షత వహించారు

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. నరసింహారెడ్డి తదితరులు ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ చంద్రప్పఆర్య అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ జి. నాగులు వందన సమర్పణ చేశారు.

పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ సమావేశం నేడు రావల్పిండిలోప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (యు.ఎన్ ఐ)

పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ అధ్యక్షులు జె.ఎ. భుట్టో అధ్యక్షతన రేపు రావల్పిండిలో ఆ పార్టీ రెండు రోజుల సమావేశం ప్రారంభంకానున్నట్లు రేడియో పాకిస్తాన్ నేడు ప్రకటించినది

జనవాక్యం

చీకటి వ్యాపారంతో నక్సలైట్ల సామ్యం

ఆర్యా,

ఆగస్టు 3వ తేదీనంచిక 'ఆంధ్రభూమి' సంపాదకీయంలో నక్సలైట్లను, బ్లాక్ మార్కెట్‌దారులను పోల్చి వ్రాయటంద్వారా వారిరువురకూ ఒకేగాట కట్టివేసినారు. నాకిది చాల ఆశ్చర్యాన్ని కలిగించినది.

రాజకీయ పరిజ్ఞానమున్న యేవ్యక్తికైనా నక్సలైట్ల గురించి తెలిసినదెమంటే,కార్మిక వర్గ నాయకత్వాన, మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థనుఅంతరింపజేసి, ఎనతా,ప్రజాస్వామ్య సమసమాజ వ్యవస్థను స్థాపించుటకై సాయుధ పోరాటంద్వారా రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకొనుట వీరి లక్ష్యం. దీన్నిసాధించడానికి వేసుకున్న కార్యక్రమంలో 'వర్గ శత్రువులను అంతం చేయడం' అనేది ఒకటట్టు. అదే వారి లక్ష్యంకాదు. దోపిడి చేయడం, వ్యక్తి స్వార్థం అనేవి వారి కార్యక్రమంలో లేనే లేవు అతికుటంగా చెప్పాలంటే యిదీ వారి పంథా

ఇక వ్యాపారస్థులను గురించి ధనసంపాదన వీళ్ళ లక్ష్యం. ఈ లక్ష్యంలో పూర్తిగా చట్టానికిలోబడి వ్యాపారంచేసేవాళ్ళు కొంతమంది. చట్టాన్ని అతిక్రమించి చీకటి వ్యాపారంద్వారా తమ లక్ష్యాన్ని చేరుకొనాలనే వాళ్ళు మరికొంతమంది. వీళ్ళకు సమాజశ్రేయస్సుగురించిన తపన మృగ్యం వ్యక్తిగత ధనార్జన, లక్షాధికారులూ, కోటీశ్వరులూ కావాలన్నదే వీళ్ళ లక్ష్యం.

వాస్తవాలువైవిధంగా వుండగా,మీరువీరిద్దర్నీ ఒకగాట కట్టివేశారు వారి ఆశయాలు (సమసమాజస్థాపన)ను సాధించడానికినక్సలైట్లు అనుసరించే పంథాను మీరు ఒప్పుకోక పోవచ్చు. అస్థాయిలో దానిని విమర్శించే హక్కు మీకు వున్నది కాని వాళ్ళ లక్ష్యాలను పక్కగా విస్మరించి. వాళ్ళను, చీకటి వ్యాపారులను ఒకేగాట కట్టటంఅనేది నైతికస్థాయి కొరవడిన సంపాదకులు మాత్రమే చేయగలరు ప్రజలకు నిజాన్ని చెప్పవలసిన పత్రికలు యిటా వ్రాయటం సమాజంపట్ల తమ విధులను విస్మరించడమే

ఇట్లా మీరు వ్రాయటం నక్సలైట్ల రాజకీయ పంథా తెలియకనైనా అయివుండాలి, తెలిసి పాఠకులను మోసగించవలెనని అయినా వుండాలి లేదా ఇందిరాగాంధీగారి ఆగ్రహానికి గురికాకుండా తప్పించుకోవాలనే తపనలో అతి విధేయతను ప్రదర్శించటమైనా అయివుండాలి

మీ సంపాదకీయాల్లో యిటువంటివి వుండవని ఆశిస్తూ పున్న వాళ్ళలో నేనొకడిని. బాలవివాహాలపై మీ సానుభూతి సంపాదకీయాలకు గర్వించేవాడిని. అటువంటి మీరు యింతటి తక్కువ స్థాయికి దిగజారగలరని అనుకోలేదు. అనుకోనిది జరిగినది కనీసం భవిష్యత్తులో యిటువంటివి మాని తిరిగి పూర్వ స్థాయిని చేరగలరని ఆశిస్తాను

బి. కమలాకరరావు

నల్లకుంట, హైదరాబాద్

శాస్త్రి విగ్రహానికి కొత్త ముసుగు

ఆర్యా,

నిజామాబాద్ మునిసి

పోచంపల్లి చేనేత సహకార సంఘం లి.,

10 % ప్రభుత్వ ప్రత్యేక రిబేటు

8-8-72 నుండి 16-8-72 వరకు

పై & డై సిల్కు మరియు కాటన్ చీరెలు

అమెరికన్ షర్టింగ్స్

విక్రయశాల, పీవర్సుకాలని, పోచంపల్లి.

(R-5215)

ట్రేయిల్ కాస్టింగుతో

ప్రఖ్యాతమైన నాటక ప్రదర్శనము

హైదరాబాద్ గాంధీ భవనములో

12-8-72 రాత్రి 10 గం. శనివారం

"కురుక్షేత్రం"

(మయసభతో)

ఆంధ్రదేశములో, ప్రఖ్యాతి గాంచిన, నటీ నటులు అందరూ యీ నాటకంలో వున్నారు కృష్ణులు-ఏ.వి. నుబ్బారావు పఱుచి, పద్మశ్రీ కలదుకూరి గుడిమెల్ల మోదుకూరి. టి.వి. రంగారావు, చెంచు రామారావు, కె. నాగేశ్వరరావు, పద్మిరా హైదరాబాద్-మైసూర్ కెఫ్, దానయ్య పాన్‌షాపు, హోటల్ స్వాగత్, చిక్కడపల్లి; హోటల్ స్వరాజ్య, సికింద్రాబాద్: ఆనంద భవనం, నాటక. రోజు హాలు వద్దనూ టిక్కట్లు అమ్మబడును.

రేటు 10/- 5/- 3/-

(R-5214)

ఫారమ్ ఎస్. టి. యు.

(స్కీమ్ నం. 184 ఆఫ్ 72)

ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికిల్స్ రూల్స్, 1964 యొక్క 316వ రూలు)

సమర్థమైన, సవ్యమైన, ఆర్థికంగా లాభసాటియైన సమన్వయాకృత రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసును సమకూర్చుట, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అవసరమైనందున షెడ్యూలు నం. I లో నిర్దేశించిన ఏరియా/రూట్ల రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించి, నడిపాలని స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్ అభిప్రాయ పడుతున్నందునా—

ఈ క్రింద ఉదహరింపబడిన షెడ్యూలు I లోని ప్రయోజనాన్ని సాధించే నిమిత్తం ఒక పథకాన్ని రూపొందించినందునా

మోటార్ వెహికిల్స్ చట్టం, 1939లోని సెషన్ 68-సి క్రింద అవసరమైన రీతిలో అదే సమాచారాన్ని ప్రజలకు ఎరుకపరిచే నిమిత్తం ఇందుమూలముగా ప్రచురించడమగుచున్నది.

షెడ్యూలు I

1. పథకం ప్రతిపాదింపబడిన పొంతము/లేదా రూటు	కామారెడ్డి-కామారెడ్డి

షెడ్యూలు II

1. రూట్ (స్టార్టింగ్ పాయింట్ మరియు టెర్మినస్ ప్రముఖ ఇంటర్మీడియెట్ స్టేషన్స్ మరియు రూట్ లెంగ్‌తో సహా)	కామారెడ్డి - కామారెడ్డి వయా గుర్గల్ రామారెడ్డి, రెడిపేట, మానేర్ బ్రాన్‌రోడ్స్ (51 కి. మీ.
2. ఏరియా (స్టార్టింగ్ పాయింట్ మరియు టెర్మినస్ మరియు ఇంటర్మీడియెట్ స్టేషన్స్ మరియు రూట్ లెంగ్‌తో సహా రూట్ల పేరు)	జిల్లాసర్వీస్ (స్టేజిక్యారేజి)
3. టౌన్ సర్వీసా? మఫిజిల్ సర్వీసా లేక రెండూనా?	ఇదివరకే ప్రకటింపబడిన ప్రతిపాదిత రూట్ లేదా రూట్స్ విషయంలో 8 కి మీ మించని ఓవర్ లాపింగ్‌గల టౌన్ సర్వీసు రూట్స్‌నూ క్యారేజిసేజిపర్మిట్స్ గల వ్యక్తులనుతప్పించి తదితర వ్యక్తులందరూ పూర్తిగా మినహాయించి ఈ క్రింద పేర్కొన్న సంఖ్యలో వాహనాలను నడపాలని ప్రతిపాదించడమైనది.
4. పూర్తిగాగాని పాక్షికంగాగాని ఇతర వ్యక్తులను మినహాయించి స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్ నడుపదలచిన గరిష్ఠ, కనీస వాహనాలు	3 బస్సులు 1 బస్సు సెలూన్ 31 నుంచి 61 సీటింగ్ కెపాసిటీ
(ఎ) గరిష్ఠ సంఖ్య (బి) కనీస సంఖ్య (సి) టైప్ (డి) కెపాసిటీ	
5. ఇతర వ్యక్తులను పూర్తిగాగాని పాక్షికంగాగాని మినహాయించి స్టేట్ ట్రాన్స్‌పోర్టు అండర్ టేకింగ్ నడుపదలచిన గరిష్ఠ, కనీస ట్రిప్పులు	
(ఎ) గరిష్ఠ సంఖ్య (బి) కనీస సంఖ్య	
6. సర్వీసును మెయింటెయిన్ చేయుటకు ప్రత్యేక సందర్భాలలో నడుపుటకూ రిజర్వ్‌లో వుంచడానికి ఉద్దేశించిన వాహనాల సంఖ్య	18 రౌండు ట్రిప్పులు 6 రౌండు ట్రిప్పులు షెడ్యూల్ సర్వీసులను నడుపటానికి అవసరమయిన మొత్తంసంఖ్యలో 12 1/2% వాహనాలను రిజర్వ్‌లో వుంచెదరు
7. వాహనాల హౌసింగ్, మెయింటెనెన్స్, మరమత్తులకు ప్రస్తుతంవున్న, ఇకముందు నెలకొల్పనున్న డిపోలు, వాహనాల హౌసింగ్, మెయింటెనెన్స్, మరమత్తుల సౌకర్యాలను తెల్పుచును.	వాహనాల హౌసింగ్, మెయింటెనెన్స్, మరమత్తులకు ప్రస్తుతంవున్న, ఇకముందు నెలకొల్పనున్న డిపోలు, వాహనాల హౌసింగ్, మెయింటెనెన్స్, మరమత్తుల సౌకర్యాలను తెల్పుచును.
8. ప్రయాణీకుల సుఖానికి సౌకర్యానికి చేయ ప్రతిపాదింపబడిన ఏర్పాట్లు	ప్రముఖ బస్టాండ్ పాయింట్‌వద్ద బస్సు స్టేషన్లు, లగేజ్ షెల్టర్లను నిర్మించ ప్రతిపాదింపబడినది అదనంగా వేసవి కాలంలో ప్రముఖ ప్రదేశాలలో త్రాగునీరు లభించే ఏర్పాట్లు చేయబడును
9. రూట్‌లో ఏఏ హాల్ట్స్‌లో, స్టాండ్స్‌లో సర్వీసులుచెప్పి టేబుల్స్‌ను ప్రదర్శించదలచినారో అయా చోట్ల చేయ ప్రతిపాదింపబడిన ఏర్పాట్లు	బస్సు స్టేషన్స్‌ను నిర్మించినసందర్భల్లోచిన ప్రముఖ బస్టాండ్ పాయింట్‌లవద్ద టైమ్ టేబుల్ బోర్డులను ప్రదర్శించెదరు
10. ప్రయాణీకుల రవాణాకు అదనంగా పశుకుల రవాణాను అనుమతించుట ప్రతిపాదింపబడినదా? లేదా?	ప్రయాణీకులు వారి స్వంత లగేజీకి అదనంగా న్యూస్ పేపర్ పార్సిల్స్ అన్ అకంపనీడ్ పార్సిల్స్ పోస్టల్ మెయిల్ బ్యాగ్స్ పీట్ల రవాణా అనుమతించబడును
11. స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్ సమర్పించ అక్షేపించు ఏ ఇతర సమాచారమైననూ	— —

స్థలం: ముషీరాబాద్,
హైదరాబాద్-20.
తేదీ: 26-7-72

(సం) కె.వి. సూర్యనారాయణ
డివిజినల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
(స్టేట్ ట్రాన్స్‌పోర్టు అండర్ టేకింగ్)

మావో తర్వాత చైనాలో సమష్టి నాయకత్వం

లండన్, ఆగస్టు 8 (యు.పి.ఐ.)

మావో సేటుంగ్ సిద్ధమైన అనంతరం, చైనాలో ప్రధాని చౌఎన్‌లై నాయకత్వాన సమష్టినాయకత్వంఆధిపత్యంలోకి రానున్నదని పెకింగ్‌నుండి పాశ్చాత్య దౌత్యవిర్గాల వారు తెలుపుతున్నారు.

పార్టియట్ తరహాలో సమష్టి పీఠాన్ని స్థాపించడానికీ, సమష్టి నాయకత్వానికి తర్జీదు యివ్వడానికీ సన్నాహాలు జరుగుతున్నాయి.

మావో ఉత్తరాధికారిగా ఏ ఒక్క నాయకుడిని నియమించబోరనే సూచనలు ప్రబలంగా ఉన్నాయి మావో ఉత్తరాధికారిగా లోగడ పరిగణించిన మాజీ రక్షణమంత్రి లిన్ పియావో అధికారం హస్తగత. చేసుకోవడానికి జరిపినకుట్ర విఫలంకాగా గత సంవత్సరం పదవీచ్యుతుడైనారు

ప్రధాని చౌ ఎన్ లై యిప్పుడు దాదాపు సంపూర్ణాధికారాలు చలాయిస్తున్నప్పటికీ, అరమరుపుకం, రోజువారీ వ్యవహారాలలో ప్రధాన భూమిక ఆయనే నిర్వహిస్తున్నారు అయినప్పటికి మావో ఉత్తరాధికారిగా ఆయన ఒక్కరే ఉంటారనే సూచనలు కనిపించడంలేదు

మావోసేటుంగ్ జాతీయ విధానాలను నిర్దేశించే తిరుగులేని నాయకుడుగా కొనసాగుతున్నప్పటికీ, సమష్టి నాయకత్వం పాలన పాక్షికంగా యిదివరకే అమలులోకి వచ్చినట్లు భావించవచ్చు

సమష్టి నాయకత్వంలో యితరసభ్యులు ఎవరు ఉన్నారో లేదా సభ్యులుకానున్న వారెవరో తెలియరాలేదు లిన్‌పియావో స్థానే రక్షణమంత్రి పదవి స్వీకరించిన యెహియెంగ్‌యింగ్‌కు స్థానం ఉంటుందని భావిస్తున్నారు. ఆయన చౌఎన్‌లైకు సన్నిహిత సహచరుడు. ఆయన వయస్సు 78 సంవత్సరాలు

సిద్దిపేట గ్రంథాలయ భవన నిర్మాణానికి 50 వేల ఆవశ్యకత

మంత్రిమదన్‌మోహన్ అభిప్రాయం

సంగారెడ్డి, ఆగస్టు 8

మెదక్‌జిల్లాలో ప్రముఖస్థానమైన సిద్దిపేట గ్రంథాలయ భవన నిర్మాణానికై యాభైవేల రూపాయలు మంజూరు చేయవలసిన ఆవశ్యకత గురించి రాష్ట్ర సాంఘిక విద్యాశాఖమంత్రి శ్రీ ఎ మదన్ మోహన్ నొక్కి చెప్పారు.

కొండపాక గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంలో మెదక్‌జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ఆయన పైఅభిప్రాయాన్ని వ్యక్తంచేశారు

మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేస్తానని రాష్ట్ర గ్రంథాలయ శాఖ మంత్రి డాక్టర్ సి హెచ్ దేవానందరావు హామీ ఇచ్చారు

జిల్లాలో మరికొన్ని శాఖా గ్రంథాలయాలను ఏర్పాటుచేయాలని విధానసభ సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి కోరారు

జిల్లాలోని గ్రంథాలయాలలో పైలట్ పథకాలను అమలు పరచవలసిన అవసరమున్నదని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి నరసింహారెడ్డి అన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. గోపాలరెడ్డి తదితరులు ప్రసంగించారు

కార్యదర్శి శ్రీ కె. దామోదరరావు మంత్రికి మెమొరాండం సమర్పించారు

కొండపాక సర్పంచ్ శ్రీ బాలరెడ్డి వందన సమర్పణ చేశారు.

మెదక్‌జిల్లాలో భారీ మెట్టున స్వాతంత్ర్య వేడుకలకు సన్నాహాలు

సంగారెడ్డి, ఆగస్టు 8

భారత స్వాతంత్ర్యదినం పండగ వార్షికోత్సవాన్ని కెద్ద మెట్టున జరిపించడానికి మెదక్‌జిల్లాలో సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్ పేములు అధికార, అనధికారుల సమావేశాన్ని ఇటీవల ఇక్కడ ఏర్పాటుచేశారు ఈ నెల 14, 15 తేదీలలో సంగారెడ్డి తదితర తాలూకా కేంద్రాలలోని ప్రభుత్వ, నియోజక భవనాలకు దీపాలంకరణ చేయాలని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని, ఈ సందర్భంగా రెండు వేల మంది పేదలకు అన్నదానం చేయదానికై విధానసభ సభ్యుడు శ్రీ రామచంద్రారెడ్డి సమ్మతించారు ఆ రోజు స్వాతంత్ర్య యోధులను సన్మానిస్తారు జిల్లా కలెక్టర్ నాయకత్వంలో సంగారెడ్డిలో ఊరేగింపు జరుగుతుంది.

ధరల పెరుగుదల నిరోధానికి పౌరజన మండలి కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 8

రాష్ట్రాలలో ధరల పెరుగుదలను నిరోధించేందుకు ఉద్యమం ప్రారంభించి, ప్రజలకు అత్యవసర సరుకుల ధరాభారంగా లభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా పౌరజన కేంద్ర మండలి విభిన్న రాష్ట్రాలలో ఉన్న తన విభాగాలను కోరింది. అత్యవసర సరుకులను దాచిపెట్టి అధిక లాభాలకు అమ్ముకొనేవారినీ, ఇతర నష్ట వ్యతిరేక కార్యకలాపాలకు అరికట్టేందుకు గానూ నిఘా సంఘాలు ఏర్పాటుచేయవలసిందిగా కూడా పౌరజన కేంద్ర మండలి కోరింది

దేశంలో నెలకొని ఉన్న కరవుపరిస్థితులను ఎదుర్కొనడంలో రాష్ట్ర పౌరజన మండలులు, జిల్లాస్థాయిలో ఉన్న ఈ మండలుల విభాగాలు రాష్ట్ర ప్రభుత్వాలకు అన్నివిధాల సహాయపడేలా చర్యలు తీసుకున్నారు.

పంచాయితీ సమితి సభ్యులు, సహకార సంఘాల అధ్యక్షులు, ఇతర ప్రముఖులు పాల్గొనేలా చర్యలు తీసుకోవడం ద్వారా పౌరజన మండలి కార్యకలాపాలు ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేయవలసిందిగా కేంద్ర మండలి కోరింది.

ఈ సందర్భంగా ఇటీవల ఇక్కడ జరిగిన సమావేశంలో ఆహార ధాన్యాల సరఫరా, పంపిణీ, ధరల నియంత్రణ, నిత్యావసర సరుకుల పంపిణీ, ఇతర సమస్యలపై చర్చించారు. ఈ సమావేశానికి పౌరజన మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. పాత్రుడు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. రాజారావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. రాజారావు, ఎ. ఎస్. ఎస్. ఎస్

వేలం అమ్మకం

హైదరాబాద్- బోగ్గులకుంటలో వున్న కెండంతస్తులు ఒక అంతస్తు కమనుములు మున్సిపల్ నెం: 4-1-1056 అండ్ 4-1-1056/1 మరియు ఎపార్టుమెంట్ భూమి మూడు భాగాలలో 15-8-72 తేది ఉ: 10-30కు ప్రజెంటులో వేలం చేయబడును: ఈ ఆస్తి నగర మధ్యంలో బ్యాంకులు, ఆఫీసులు సమీపమున వున్న ది పూరి మిక్రాలను, అమ్మకం నిమిత్తం వేలానికు అభిలాషగల వారు దిగువ తెల్పిన వారిని తేది తారీకు మినహా అన్ని రోజుల్లో ఉ: 7-00 నుంచి 9-30 రాత్రి 7-30 నుండి 9-30 మధ్య సంప్రదించవచ్చును

వి. యాదగిర్‌రావు
బి ఎ ఎల్ ఎల్ బి
అడ్వొకేట్
8-3-888, కాచిగూడ
హైదరాబాద్-27- ఆ ప్ర
ఫోన్: 46061

(ఆర్— 5212)

జ్యోతిషం

విదారించకండి మీ జీవిత విషయాలు జ్యోతిషంద్వారా సరిగా తెప్పించుకుని వ్యాధులు కష్టాలు తొలగిపోవుటకు క్షేమ విధానాలకు మీ జీవితానికి, ఉద్యోగ ప్రమోషన్, పిల్లలు మొదలగువాటికి సర్వసమస్యలకు పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు: ఉ 8-00 నుండి 12-00 సా 4-00 నుండి 8-00 గంటలు సంప్రదించండి

ఆర్. శక్తివాలా
